శ్రీ భద్రకాళి దేవాలయంలో వైభవంగా ప్రారంభమైన **శాకాంబరి ఉత్సవాలు**

8 లో




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం । 7 । జూలై । 2024 । పేజీలు : 10




# ఎంజిఎం సిబ్బందిపై కలెక్టర్ ఫైర్

2 లో

విధులకు గైర్హాజరైన వైద్యులకు షో కాజ్ నోటీసులు

ముందస్తుగా హాజరు రిజిస్టర్‌లో సంతకం చేసిన డాక్టర్లపై సస్పెన్షన్ కు సిఫారసు

అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు ... నాణ్యమైన వైద్యం అందించి పేద ప్రజలకు అండగా ఉండాలి

మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఎంజిఎంపై సీఎం ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

# పైసల్లేని పంచాయతీలు

పల్లె పాలన సాగేదెలా!

నిలిచిన ఆర్థిక సంఘం నిధులు

పంచాయతీలపై నిర్వహణ భారం

ఇబ్బందుల్లో కార్యదర్శులు




సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 06, పైసల్లేని పంచాయతీలో పల్లె పాలన సాగేదెలా అన్న వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. వర్షాకాలం సీజన్ మొదలైంది. ఈ నేపథ్యంలో పంచాయతీలో నిధులు లేక ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోవడమే కాకుండా పాలన అస్తవ్యస్తంగా మారిందనే మిగతా 2లో..



5 లో

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

అర్ధరాత్రి ఇష్టా రాజ్యాంగ డబుల్ బెడ్ రూమ్

## ఇండ్ల నిర్మాణ పనులు

పనులను పర్యవేక్షించని అధికారులు

గతంలోనూ ఇదే పరిస్థితి

నిర్మాణ పనుల పై అధికారుల దాటవేత ధోరణి



2 లో

## బొగత జలపాతంలో సందడే సందడి

బొగత అందాలకు ఫిదా అవుతున్న పర్యాటకులు



2 లో

గంజాయి సేవించి జీవితాలు

## నాశనం చేసుకోవద్దు

జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



7 లో

### అర్ధరాత్రి ఇష్టా రాజ్యాంగ డబుల్ బెడ్ రూమ్

## ఇండ్ల నిర్మాణ పనులు



గణపురం జులై 06 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని పాత తహసిల్దార్ కార్యాలయం సమీపంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణ పనులు అధికారుల పర్యవేక్షణ లేకుండా అర్ధరాత్రి కొనసాగుతున్నాయి. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇండ్లు ఇప్పటికే శిథిలావస్థకు చేరుకున్నాయి. కొన్ని గోడలు పగుళ్లు చూపి పెచ్చులూడి పోయాయి. పూర్తయిన ఇళ్లను కూడా పంపిణీ చేయకపోవడంతో అవి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారాయి. ఇదిలా ఉండగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. సదర్ కాంట్రాక్టర్ ఇష్టా రాజ్యాంగ అర్ధరాత్రి పనులు చేస్తుండడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా నాణ్యత ప్రమాణాలను పరిశీలించాల్సిన సంబంధిత అధికారులు ఎవరూ నిర్మాణ పనుల వద్ద ఉండడం లేదు. దీంతో నాణ్యత పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి నూతనంగా నిర్మించే డబుల్ ఇండ్ల నిర్మాణాలను నస్త ప్రమాణాలు పాటించేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## బొగత జలపాతంలో సందడే సందడి

### బోగత అందాలకు ఫిదా అవుతున్న పర్యటకులు

వాజేడు జులై 6 మేజర్ న్యూస్ సూర్య :ములుగు జిల్లా వాజేడు మండలంలోని బొగత జలపాతం ఉప్పొంగి ప్రవహిస్తుంది ఆ గుట్టలపై నుంచి జారువారే నీరు పాల నురుగు వలె తుంపర్లు తుంపర్లుగా పడుతూ ఉండటంతో అందాన్ని చూసి పర్యటకులు ఫిదా అవుతున్నారు. ఒకవైపు పచ్చటి ప్రకృతి మరోవైపు పక్షుల కేరింతలు జల సవ్వడి తో జలపాతం పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తుంది 50 అడుగుల ఎత్తు నుంచి జారువారే నీరు పాల నురుగు లాగా ఉండడంతో బొగత తన అందాలని ఆరబోసినట్లు ఉంది. చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి ఈ బోగతా జలపాతం అందాలను చూడటానికి పర్యటకులు తండోపతండాలుగా వస్తున్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



తాడ్వాయి జులై 06మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ అధ్యయన కేంద్రం బంజార హిల్స్ రోడ్ నెం 14 కె.బి.ఆర్ పార్క్ కు ఎదురుగా,హైదరాబాద్ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (యు.పి.ఎస్.సి) సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సి.యస్.ఎ.టి) 2024-25 విద్యా సంవత్సరం ప్రవేశానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షకు 33 జిల్లాలకు చెందిన నిరుద్యోగ అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బి.సి మైనారిటీ వర్గాల వారు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై వార్షిక ఆదాయం 3 లక్షలు మించకుండా ఉన్నటువంటి వారు హెచ్ టి టి పి, టి ఎస్ ఎస్ టి వై సి ఐ ఆర్ సి ఎల్ ఈ వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో మాత్రమే 17.06.2024 నుండి 10.07.2024 వరకు దరఖాస్తు జేసుకోవలసిందిగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 27.07.2024 రోజున ఎంపిక పరీక్షా నిర్వహించడం జరుగుతుందని ప్రవేశ పరీక్షలో పొందిన మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు ప్రవేశం కల్పించి యస్సీ స్టడీ సర్కిల్ బంజార హిల్స్ హైదరాబాద్ లో సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షకు ఉచిత వసతి భోజనంతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అర్హులైన అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలంగాణ యస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ సంచాలకులు డాక్టర్.కె. జగన్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పైసల్లేని పంచాయతీలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 06, పైసల్లేని పంచాయతీలో పల్లె పాలన సాగేదెలా అన్న వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. వర్షాకాలం సీజన్ మొదలైంది. ఈ నేపథ్యంలో పంచాయతీలో నిధులు లేక ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోవడమే కాకుండా పాలన అస్తవ్యస్తంగా మారిందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ , గత ప్రభుత్వ హయాంలో కొనుగోలు చేసిన ట్రాక్టర్ల కిస్తీలు, సిబ్బంది వేతనాలు గుదిబండగా మారాయి. డబ్బులు లేక చాలా గ్రామాల్లో సిబ్బందికి జీతాలు ఇవ్వలేక పోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రాంట్లు రాకపోవడం సమస్యగా మారింది. కొన్ని పంచాయతీ లకు మాత్రమే ఆదాయం ఉంటుంది. అలాంటి చోట పెద్దగా ఇబ్బంది లేదు.కానీ మిగితా పంచాయతీల పరిస్థితి దయనీయంగా తయారైంది. చిన్న పంచాయతీ లకు వచ్చే నిధుల కంటే ఖర్చులు అధికంగా ఉంటుండటంతో ఆర్థిక ఇబ్బందులు తీవ్రమయ్యాయి. ఆరు నెలల నుండి నిధులు విడుదల కావాల్సి ఉండగా నిధులు విడుదల కాకపోవడంతో పారిశుద్ధ్య సిబ్బందికి వేతనాలు చెల్లించలేని దుస్థితి నెలకొంది. అదికాకుండా విద్యుత్ దీపాల నిర్వహణ, బిల్లుల చెల్లింపుల ఇలా ప్రతి పనికి డబ్బులు అవసరం . కానీ మెజార్టి పంచాయతీ ల్లో డబ్బులు లేకపోవడం సమస్య గా మారింది. దీంతో కార్యాదర్శులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

#### పాలన సాగేదెలా....

వర్షాకాలం సీజన్ మొదలైంది. ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపో యి వ్యాధులు ప్రబలే పరిస్థితి ఉంటుంది. సానిటేషన్ పనులు చేయడానికి డబ్బులు సరిపడే లేక కార్యదర్శులు ఇబ్బం దులు పడుతున్నారు. గతంలో జిల్లా స్థాయిలో నిధులు విడుదల అయితే జనాభా ఆధారంగా గ్రామాలకు కేటాయించే వారు. ప్రస్తుతం నేరుగా జమ చేస్తుండటంతో ఏ నెలలో ఎన్ని నిధులు జమయ్యాయో తెలియని పరిస్థితి నెలకొంది. మరో వైపు ఏడు నెలలుగా ఆర్థిక సంఘం నిధులు నిలిచి పోయాయి. రాష్ట్ర ఆర్థిక సంఘం నుంచి బకాయిలున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామాల్లో మురుగు కాలువల శుభ్రత , వీధి దీపాల నిర్వహణ తదితర ప్రశ్నార్థకంగా మారింది. వర్షాకాలంలో దోమల బెడత పెరుగగా ఫాగింగ్ యంత్రాలు కరవయ్యాయి. అదికాకండా పాలక వర్గాల పదవీకాలం ముగియక ముందే పంచాయతీ పెద్దలు తమకు రావాల్సిన బిల్లులకు సంబంధించి ఖజానాలో ఉన్న డబ్బులు ఎప్పుడో ఖాళీ చేశారనే వ్యాఖ్యలు ఆయా గ్రామాల ప్రజల నుండి వ్యక్తం అవుతున్నాయి. మార్చి అఖరు వరకు పంచాయతీల్లో పన్నుల బకాయిలతో పాటు రెగ్యులర్ పన్నులు వసూలు చేస్తారు. పాలక వర్గాల పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో ముందుగానే కొన్ని చోట్ల పన్నులు వసూలు చేశారు. వచ్చిన డబ్బులను పంచాయతీ అవసరాలకు వెచ్చించారు. కొందరు తాము సమకూర్చిన సామాగ్రికి బిల్లుల పెట్టి డబ్బులు తీసుకున్నారు. దీంతో పంచాయతీ ఖజానాలు ఖాళీ అ య్యాయి. జీపీలకు ప్రత్యేకాధికారులను నియమించినా వారు చుట్టపు చూపులా వచ్చి వెళ్తున్నారు. బాధ్యత అంతా పంచాయతీ కార్యదర్శులే మోయాల్సి వస్తోంది. విద్యుత్ దీపాల నిర్వహణ ఇంకా ఏ అవసరం ఉన్నా కార్యదర్శులు సర్దుబాటు చేస్తున్నారు.. అయితే ఎక్కువ మొత్తం లో డబ్బులు అవసరం ఉన్నప్పుడు వారు కూడా చేతులెత్తేసే పరిస్థితి ఏర్పడింది. పంచాయతీ లకు ఇచ్చిన ట్రాక్టర్లు, ట్రాలీలు, ట్యాంకర్ల ఇన్స్టాల్ మెంట్లు చాలా చోట్ల నిధుల సమస్యతో పెండింగ్ లో ఉంటున్నాయి.పెద్ద పెద్ద గ్రామ పంచాయతీల్లో సర్దుబాటు చేస్తున్నారు. సగానికి పైగా పంచాయతీల్లో నిధుల సమస్య తో కిస్తులు చెల్లించడం లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గ్రాంట్లు విడుదల చేసి పంచాయతీల కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా డాక్టర్ కె వెంకటనారాయణ



పరకాల, జూన్ 06, మేజర్ న్యూస్: నెల 3 వ తేదీన మండల పరిషత్ అధ్యక్షుల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో పరకాల మండల ప్రత్యేక అధికారి గా జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ కె వెంకటనారాయణ ను జిల్లా కలెక్టర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా శనివారం కె. వెంకటనారాయణ విధి నిర్వహణలో చేరి భాధ్యతలు చేపట్టారు . ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది వారికి శాలువలు, బోకే తో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏలాంటి సమస్యలు రాకుండా అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకుంటామని అన్నారు.అనంతరం వనమహోత్సవం కార్యక్రమం లో భాగంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు, కార్యాలయ సిబ్బంది, ఈజియస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులతో కలిసి మొక్కలు నాటారు .ఈ కార్యక్రమంలో ఏపిఓ ఇందిర, కార్యాలయ పర్యవేక్షకులు శైలశ్రీ, ఈసీ రజనీకాంత్, టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు, సుమలత, పంచాయతీ కార్యదర్శులు రిజ్వానా, సుమలత, ప్రియాంక ,మసూద్, అనిత తదితరులు పాల్గొన్నారు .





## ఎంజిఎం సిబ్బందిపై కలెక్టర్ ఫైర్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 06, మేజర్ న్యూస్: ఎంజిఎం సిబ్బంది పై కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఫైర్ అయ్యారు. జులై నెలలో హాజరు రిజిస్టర్ లో ముందస్తుగానే మొత్తం నెల రోజులు సంతకం చేసిన డాక్టర్ ను సస్పెండ్ చేయాలని కలెక్టర్ డిఎంఈ కు సిఫార్స్ చేశారు. విధులకు గైర్హజరైన వైద్యులకు షోకాజ్ నోటీస్ జారీ చేశారు. ఎంజిఎం ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందించి పేద ప్రజలకు అండగా ఉండాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెచ్చరించారు. డాక్టర్ , సిబ్బంది పై పర్యవేక్షణ , సమన్వయం లోపం నకు గల కారణాలు తెలుపాల్సిందిగా కోరుతూ ఎంజిఎం సూపరింటెండెంట్‌ను సంజాయిషీ కోరారు. శనివా రం జిల్లా కేంద్రంలోని ఎంజిఎం ఆసుపత్రి ని జిల్లా కలెక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఓపి జనరల్‌తో పాటు ఆయా వార్డుల్లో రోగులకు అందిస్తున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఓపి సేవలు , అన్లైన్ రిజిస్ట్రేషన్‌లను పరిశీలించారు. రోజుకు ఎన్ని ఓపి లను చూస్తున్నారు. ఆసుపత్రిలో పేషెంట్ల కు శుభ్రమైన తాగునీరు అందిస్తున్నారా అని తెలుసుకు న్నారు. ల్యాబ్ విభాగాన్ని తనిఖీ చేసి డయాగ్నోస్టిక్స్ పరీక్షల రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఐసియూ, వెంటిలేటర్లకు సంబంధించిన పరికరాలపై కలెక్టర్ ఆరా తీశారు.ఆసుపత్రి రికార్డులను పరిశీలించి సిబ్బంది గురించి ఆరా తీశారు. సరైన సమయానికి సిబ్బంది వైద్యు లు హాజరై వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుప్రతులకు అవసరమయ్యే మం దులు ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లల విభాగానికి కూడా కలెక్టర్ తనిఖీ చేసి చిన్న పిల్లలకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయో అని నేరుగా పిల్లల తల్లిదండ్రులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. డెంగ్యూ ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా సేవలు అందించా లని సూచించారు. అనంతరం అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదల కు మెరుగైన వైద్య సేవలు అందిం చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంజిఎం పై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డిఓ కృష్ణవేణి, ఎంజిఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్ర శేఖర్ , ఆర్ఎంఓ మురళి తదితరులు పాల్గొన్నారు.



## మన పరిసరాలు... మన బాధ్యత

### మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనదే

### ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్



మహబూబాబాద్, రూరల్, జూలై 6,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు శనివారం మహబూబాబాద్ జిల్లా అన్ని పోలీస్ స్టేషన్స్ లో పోలీస్ అధికారులు సిబ్బంది తో కలిసి పరిసరాలు శుభ్రపరిచారు.వర్షాకాలం మురికి నీరు, వాటి వాళ్ళ దోమలు, వాటి వాళ్ళ విషజ్వరాలు ప్రభలించే అవకాశం ఉన్నందున పోలీస్ స్టేషన్ ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేసారు. వర్షపు నీరు నిలువ ఉండకుండా కాలి సీసాలు, బాటిల్ మూతలు, ప్లాస్టిక్ కవర్లు లాంటివి లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

## వామ్మో కొండచిలువ



గీసుగొండ జులై 6 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామ శివారులోని కోళ్ల ఫారం దగ్గర భారీ కొండ చిలువ కనపడటంతోఅటువైపు వెళుతున్న అదే గ్రామానికి చెందిన బోయిన గణేష్ చూసి భయంతో గ్రామస్తులకు సమాచారం అందించాడు. వెంటనే మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య అటవీ అధికారులకు సమాచారం అందించారు.వారు కొండచిలను బంధించి తీసుకెళ్లారు. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, పలకల పంపిణీ



కేసముద్రం,జూలై 6,మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కల్వల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని బోడ గుట్ట తండ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు శనివారం పిల్లలకు కావలసిన ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. కేసముద్రం స్టేషన్ కు చెందిన సద్గురు తాళ్ళపల్లి రాజు విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు, క్రేయాన్స్, పెన్సిల్స్,షాప్నర్, బలుపాలు బహుకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కల్వల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ..ప్రతి వ్యక్తి సేవాగుణం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలిశాల నవీన్, పాఠశాల హెచ్ఎం. డి.వెంకటరమణ, సీఆర్పీ ఇసంపల్లి ఉదయ్, ఉపాధ్యాయుడు గనె యాదగిరి, గ్రామ కార్యదర్శి రాజేష్, అంగన్ వాడీ టీచర్ నీల తదితరులు పాల్గొన్నారు.

## సేవాగుణం కలిగి ఉండాలి

### గ్రంథాలయ మాజీ చైర్మన్ అయూబ్ ఖాన్



కేసముద్రం, జూలై 6 ,మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి ఒక్కరు సేవా గుణం కలిగి ఉండాలని కేసముద్రం స్టేషన్ శ్రీ వివేకానంద గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ మహమ్మద్ అయూబ్ ఖాన్ అన్నారు. కేసముద్రం స్టేషన్ కు చెందిన పీడీఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బనిశెట్టి విజయ,వెంకటేష్ దంపతుల కుమారుడు, కోడలు బనిశెట్టి లోకేష్, అక్షర దంపతుల కుమార్తె ప్రతిష్టిత మొదటి జన్మదినం పురస్కరించు కొని శనివారం కేసముద్రం విలేజ్ పరిధి చైతన్య నగర్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పీడీఎస్ఎస్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రైటింగ్ బుక్స్, డ్రాయింగ్ బుక్స్, నోట్ బుక్స్,పలకలు,పెన్నులు పెన్సిల్స్ బహూకరించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. ప్రతిష్టిత జన్మదినం పురస్కరించు కొని ఆడంబర వ్యయం చేయకుండా విద్యార్థులకు ఉపయోగపడే ఉపకరణాలు అందించడం అభినందనీయం అన్నారు. జిల్లా ఎండిపిఎల్ఎఫ్ అధ్యక్షులు, బిషప్ పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ.. ప్రజలు వృధా ఖర్చు చేయకుండా నిరుపేద ప్రజలకు తమకు తోచిన సహాయం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బనిశెట్టి విజయ,వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, మాజీ ఎంపీటీసీ కొమ్ము స్వాతి రాహుల్, తుంపిల్ల వెంకన్న, పాస్టర్ సుధాకర్, ఆశా వర్కర్ స్వర్ణ, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### పీ.హెచ్.సి ఆధ్వర్యంలో తండాల్లో వైద్య శిబిరం ఏర్పాటు

### మండల వైద్యాధికారి డాక్టర్ అర్చన



గీసుగొండ జులై 6 మేజర్ న్యూస్ (సూర్య) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గీసుగొండ పరిధిలోని నంద నాయక్ తండా,మంగళ్ తండా, గ్రామాల్లో మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అర్చన తెలిపారు.ఈ క్యాంపు డాక్టర్ సదానందం ,సి హెచ్ ఓ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. వైద్య శిబిరంలో 75 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని,జ్వరంతో బాధపడుతున్న 8 మందికి రక్తనమోనాలు సేకరించి ఉచితంగా మందులు అందచేసినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో సూపర్ వైజర్స్ కిరణ్ కుమార్,స్వరూప, ఏఎన్ఎంలు రత్నవల్లి, రమ, హెల్త్ అసిస్టెంట్ లచ్చయ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రావు 38వ వర్ధంతి వేడుకలు



మహబూబాబాద్, రూరల్, జూలై 6,మేజర్ న్యూస్ (సూర్య):రామకృష్ణ మాదిగ హక్కుల దండోరా ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహబూబాద్ రైల్వే స్టేషన్ ముందు ఉన్న జగ్జీవన్ రావు విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ దళిత బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి భారత దేశ దళిత మొదటి ఉప ప్రధాని, రక్షణ శాఖ మంత్రి రైల్వే శాఖ మంత్రి విద్యార్థి దశ నుండి ఎన్నో అవమానాలను,అంటరానితనాన్ని ఎదుర్కొని రాజకీయపరంగా నిలదొక్కుకున్న దళిత నేత ఈ దేశ బహుజన వర్గాలకు స్పూర్తి ప్రదాత ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నేతలు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కనీస మద్దతు ధర చట్టం అమలు చేయాలి



జఫర్ గడ్, జులై 6మేజర్ న్యూస్(సూర్య): పెరుగుతున్న రైతుల పెట్టుబడిని పరికిణంలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర చట్టం అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. కనీస మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఆంజనేయులు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ రైతు పంట వేయకముందే పంట యొక్క ధరను నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ప్రకటించిన పంటల మద్దతులను సరిగా లేవని అన్నారు. వెంటనే వాటికి సవరించి కనీస మద్దతు ధర ప్రకటించాలి. గత ఏడాది నిర్ణయించిన గంటల ధరలు ఐదు ఏడు శాతం పెంచారని తెలియజేశారు. కూరగాయలతో పాటు పండ్లకు కూడా ధరలు నిర్ణయించి అమలు చేయాలి.పంటలకు కనీస మందుల ప్రకటించక పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా రైతుల సమీకరించి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పిన్నింటి సమ్మయ్య, రైతు సంఘం మండల అధ్యక్షు డు మూడిక కొమురయ్య ,నీరటి కొమరన్న ,పిన్నింటి సత్తన్న, ఎర్ర రవి ,మంచాల బుచ్చన్న ,మంచాలు రాజలింగం ,మంచాల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిసి హాస్టల్ విద్యార్థులకు నోట్బుక్స్ పంపిణీ



కమలాపూర్ జూలై 06 మేజర్ న్యూస్: కమలాపూర్ మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ హాస్టల్లో అసిస్టెంట్ బీసీ సంక్షేమ అభివృద్ధి అధికారి లక్ష్మణ్ హాస్టల్ వార్డెన్ శంకరయ్య తో కలిసి విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల హాజరు, క్రమశిక్షణ, హాస్టల్ జీవితం, చదువు ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాలకు సక్రమంగా హాజరుకావాలని క్రమశిక్షణతో నడుచుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. హాస్టల్ పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది రాజమౌళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలి



మహబూబాబాద్, టౌన్, జులై 06, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ లోని భాగంగా జూన్ జులై ప్రోగ్రామ్ థీమ్ 'గ్రీన్ ఇండియా మిషన్' కింద శనివారం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న ముఖ్య అతిథిలుగా పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని అలాగే విద్యార్థులు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. శ్రీ చైతన్య స్కూల్ వారు చేపడుతున్న ఒక మంచి కార్యక్రమం అని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ దండెబోయిన వెంకన్న, డౌలాగర్ శంకర్, అంబాల శివకుమార్, ప్రిన్సిపాల్ భార్గవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ



చెన్నారావుపేట జూలై 6 (సూర్య మేజర్ న్యూస్): విద్యార్థులకు నోటు బుక్కులు, పలకలు, పెన్నులు, కంపాక్స్ బాక్సులు ఇతర వస్తు సామాగ్రిని తిమ్మరాయిని పహాడ్ గ్రామానికి చెందిన మంద నరేష్ పంపిణీ చేశారు. శనివారం మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తన మిత్ర బృందంతో కలిసి విద్యార్థులకు వస్తు సామాగ్రిని అందజేశాడు. విద్యార్థులు చదువుల్లో రాణించాలని సూచించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పూదోట శౌరీలు, ఉపాధ్యాయురాలు రోజమ్మ, మిత్ర బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో విద్యనభ్యసించాలి

### డీఈఓ పి.రామారావు

### పెనుగొండ జడ్పీ హైస్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈఓ



కేసముద్రం,జూలై 6,మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో విద్యనభ్యసించాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు అన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు శనివారం మండలంలోని పెనుగొండ జడ్పీ హైస్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డీఈవో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించా లని,అదేవిధంగా ప్రతి ఒక్క విద్యార్థి ఆట పాటలతో ఆనందంగా విద్యాభ్యా సాన్ని కొనసా గించాలని సూచించారు.విద్యార్థులకు పాఠ్య పుస్తకాల ముందు భాగంలో ఉన్న జాతీయ గీతాల ఔన్నత్యాన్ని తెలియచే యటం ద్వారా దేశభక్తిని పెంపొందించవ చ్చని,దీనిపై ఉపాధ్యా యులు దృష్టి సారించాలని తెలిపారు.ముఖ్యంగా ప్రతి పాఠశాలలో గ్రేడింగ్ పై అవగాహన కల్పిస్తూ చార్ట్ లను, తరగతి గదుల్లో , స్టాఫ్ రూమ్ లలో ప్రదర్శించాలని డీఈవో సూచించారు.విద్యార్థులు సమ్మేటివ్ వన్ ఎగ్జామినేషన్ నుండి ఉత్తమ ర్యాంకులను సాధించటానికి ప్రయత్నించాలని, దానికి ఉపాధ్యాయుల సహకారాన్ని ఈ సందర్భంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు డీఈఓ రామారావు సూచించారు. ప్రతి పాఠశాలలో విధిగా విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచిస్తూ మధ్యాహ్న భోజన కార్యక్రమ కార్మికులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాలేరు యాదగిరి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం వెంకట్రాం నరసయ్య, పాఠశాల ఉపా ధ్యాయులు అంజయ్య, గురు నాథరావు, హుస్సేన్,మల్లేశం, సత్యం ,కిషన్ , వెంకటగిరి ,వీరేందర్ భీముడు, భాస్కర్, రవికుమార్ విజయ చందర్ , శ్రీనివాసరావు , ఉపాధ్యాయినిలు మాధవి, మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివి

### బిజెపి మండల అధ్యక్షులు ముడుతనపెల్లి ప్రభాకర్



మల్లూర్, జూలై 06 మేజర్ న్యూస్ సూర్య: హిందూ జాతీయవాద నాయకులు, హైందవ ఏకీకరణకు తోడ్పడిన ఉద్యమ నేత భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, బిజెపి మల్హర్రావు మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ అన్నారు. శనివారం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన తాడిచర్ల లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భారతీయ జన సంఘ్ ను స్థాపించి హైందవ ఏకీకరణకు తోడ్పడిన మహనీయులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని ఏక్ దేశమే దో విధాన్ దో ప్రధాన్ నహి చెలేంగే అంటూ జాతీని జాగృతం చేసి ప్రాణ త్యాగం చేసిన మహనీయులు అని కొనియాడారు. అనంతరం ప్రదాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు అమ్మ పేరుతో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జీ మల్లెవేణి రమేష్, బూత్ అధ్యక్షులు తోకల గట్టయ్య, అంగజాల సంజీవ్, బిజెపి నాయకులు కోట నవీన్, ఊదరి మహేష్, నిషాన్, చిగురు సంజీవ్, కుమార్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# రచన వెంచర్ పై చర్యలు తీసుకోండి

### నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీకి 10% భూమి ఇవ్వకుండా ప్లాట్స్ అమ్మకాలు

### గతంలో పిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు

### బరుపటి శ్రీనివాస్ ,సామాజిక కార్యకర్త, విశ్వనాథపురం



గీసుగొండ జులై 6 మేజర్ న్యూస్ (సూర్య): మండలం లోని దస్రునాయక్ తండాలో నిబంధనలు పాటించకుండా ఏర్పాటు చేసిన రచన వెంచర్ పై చర్యలు తీసుకోవాలని విశ్వనాథ పురం గ్రామానికి చెందిన బరుపటి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో వంగేటి అశోక్ కుమార్ అక్రమ వెంచర్ ఏర్పాటు చేసి కూడా,డిటిసిపి ఆక్ట్ ప్రకారం 10% భూమిని ప్రభుత్వానికి కేటాయించకుండా ప్లాట్స్ చేసి అమ్ముకుంటున్నారని ఆరోపించారు. రచన వెంచర్ పేరుతో వంగేటి అశోక్ కుమార్ వెంచర్ ను ఏర్పాటు చేసి పది శాతం ఓపెన్ ప్లేస్ ను గ్రామపంచాయతీకి ఇవ్వకుండా చాలా వరకు ప్లాట్ చేసి విక్రయించడాని, ఇట్టి విషయాన్ని డిసెంబర్ 28 2021 రోజు గీసుగొండ ఎంపీఓ కు లెటర్ ద్వారా తెలియపరిచినట్లు ఆయన పేర్కొన్నారు.గీసుగొండ మండల అధికారులు ఇట్టి విషయాన్ని కూడా అధికారులకు తెలియపరచగా వంగేటి అశోక్ కుమార్ వెంచర్ యొక్క రోడ్లను, ఎలక్ట్రిసిటీని ప్రజలు వాడుకోవచ్చని, గ్రామపంచా యతీకి మండలాధి కారులకు రాసిచ్చాడని అన్నారు. సర్వే నంబర్ 681/ఏ/1 మరియు 692 /ఏ2 మరియు 681 మరియు 691 /సి మరియు 694 ,691/ఏ1,681/ఏ సర్వే నంబర్లలో గల భూములలో వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్స్ గా విభజించి అమ్ముతున్నాడని,10 శాతం భూమిని గ్రామపంచాయతీకి కేటాయించకుండా వెంచర్ లోని మొత్తం ప్లాట్స్ అమ్ముతున్నాడు తెలిపారు. ఇట్టి అమ్మకాన్ని ఆపివేయాలని కూడా అధికారులకు,వరంగల్ రూరల్ జిల్లా రిజిస్ట్రార్ కు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. గిరిజన గ్రామమైన దస్రునాయక్ తండా గ్రామపంచాయతీకి 10 శాతం భూమిని వెంచర్ నందు కేటాయించి అక్కడ ఉండే ప్రజలకు క్రీడా ప్రాంగణమును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి



కురవి ,జూలై 6 ,మేజర్ న్యూస్ (సూర్య): సీజనల్ వ్యాదులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం కురవి మండల కేంద్రములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ స్కూల్, గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు) అంగన్వాడి కేంద్రం, ఆయుర్వేద వైద్యశాల ను జిల్లా కలెక్టర్ అ్వత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాదులను ముందస్తుగా గుర్తించేందుకు పరీక్షలు నిర్వహించి,ఆరోగ్య కేంద్రంలో ఓపి పెంచాలని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం లో విద్యాబోధనలు అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.విద్యార్థిని విధ్యార్థులకు కావలసిన వసతులు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, విద్యుత్ నిరంతరం అందేలా చూడాలని, డిజిటల్ విద్యా బోధనలు కంప్యూటర్స్ ల్యాబ్ ద్వారా నిర్వహించాలని సూచించారు.నిత్యం మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని, వసతి గృహాల్లో ఉండే బాలికల రక్షణ నిమిత్తం నిత్యం పర్యవేక్షించాలని, ఆయుర్వేద వైద్యశాల ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు బలవర్ధకమైన పౌష్టిక ఆహారం అందిస్తూ, ప్రైమరీ విద్యను వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలని, ఉపాధ్యాయులహాజరు పట్టిక వివరాలను పరిశీలించి,



ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. విద్యార్థిని ,విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా బడికి హాజరయ్యేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో డా విరాజిత, సహాయ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సత్యవతి, ప్రధాన ఉపాధ్యాయులు వహీద్, ఉప్పలయ్య, తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీఓ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ హమాలి కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

### కార్మికులకు ఉపాధి దొరికే విధంగా సరుకులు మార్కెట్లో దిగుమతి చేయాలి

పరకాల, జూలై 06, మేజర్ న్యూస్: మార్కెట్ హమాలి కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మికులకు ఉపాధి దొరికే విధంగా సరుకులను మార్కెట్లో దిగుమతి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన ఏఐటియూసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మల రాంమూర్తి, ఇల్లందుల రాములు, లంక దాసరి అశోక్లు డిమాండ్ చేశారు. శనివారం పరకాల వ్యవసాయ మార్కెట్ హమాలి దడవాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.లంకదాసరి అశోక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ధర్మల రాంమూర్తి, ఇల్లందుల రాములు హాజరైన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రతి సరుకులు మార్కెట్ లోనే దిగుమతి చేయాలని అలా చేయ కుండా డైరెక్ట్ గా మిల్లులకు సరుకులు పోవడం వల్ల కార్మికులకు ఉపాధి లేకుండా పోతుందని తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు గాకూతూరు ప్రతాప్ రెడ్డి, ఇల్లందుల రాములు, అధ్యక్షులుగా లంకదాసరి అశోక్, ఉపాధ్య క్షులుగా బి. యాదగిరి, ఎం. రాజేశ్వర్ , ప్రధాన కార్యదర్శిగా ఎన్. శంకర్, సహాయ కార్యదర్శులుగా ఎస్. తిరుపతి, ఆర్. ధర్మ, సుధాకర్ సాంబయ్య, శంకర్, కమిటీ సభ్యులుగా లాలు ప్రసాద్,కుమార్, అయిలయ్య, సాంబయ్య, పాపయ్య ,రాజయ్య, రాజు, ఎల్లమ్మ, సుందరమ్మ, కోశాధికారిగా శ్రీపతి రాజు లు ఎన్నికైనట్లు అధ్యక్షులు లంకదాసరి అశోక్ తెలిపారు.



# సైబర్ హైజీన్ సైబర్ పరిశుభ్రత పోస్టర్ విడుదల చేసిన ఎస్పీ

మహబూబాబాద్, రూరల్, జూలై 6,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ చేతుల 'సైబర్ హైజీన్' అనే పోస్టర్ విడుదల చేయడం జరిగింది, ఇందులో సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండాలి అంటే చేయవలసిన పనులు మరియు చేయకూడని పనులు గురించి ప్రచురించడం జరిగింది..ఈ పోస్టర్ ను ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో, గవర్నమెంట్ ఆఫీసులు, స్కూల్స్,కాలేజెస్ మరియు ఇతర ప్రదేశాల్లో అంటించి ప్రజలకు సైబర్ నేరాల మీద అవగాహన కల్పించడం దీని లక్ష్యం చేయవలసిన పనులు- ధృడమైన మరియు పొడవైన పాస్వర్డ్ లను ఉపయోగించాలి మరియు వాటిని తరచుగా మార్చుతూ ఉండాలి- మీ సోషల్ మీడియా ఖాతాలలో డేటా గోప్యత సెట్టింగ్స్ ఉపయోగించి మరియు వాటిని ప్రైవేట్ గా ఉంచాలి- ఉపయోగంలో లేనపుడు మీ కంప్యూటర్ మరియు మొబైల్ ఫోన్ లాక్ చేయండి- మీ ఆన్లైన్ ఖాతాల కోసం రెండు దశల ప్రామాణీకరణ( టూ ఫ్యాక్టర్ ఆథెన్టికేషన్) ఉపయోగించండి- మొబైల్ అప్లికేషన్లను ఇన్స్టాల్ చేసేటప్పుడు కాల్స్, కాంటాక్ట్స్, మెసేజెస్, మీడియా మరియు లోకేషన్ ఆక్సెస్ అవసరం ఐతేనే ఆలోచించి ఇవ్వండి- వెబ్సైట్ బ్రౌస్ చేసేటప్పుడు ముందు ఖుజూ లో జ్టిఇట// కోసం తనిఖీ చేయండి చేయకూడని పనులు- అపరిచితులు పంపిన లింక్స్ లేదా వెబ్సైట్ లలో పాప్ అప్స్ క్లిక్ చేయకూడదు- అపరిచిత వ్యక్తులకు మీ బ్యాంకు కార్డు యొక్క సి వి వి తో సహా మీ వ్యక్తిగత సమాచారం, ఓటిపి క్రెడిట్/డెబిట్ కార్డు సమాచారం చెప్పకూడదు - తప్పుడు సూచనలు చేస్తూ మెయిల్స్ లలో పోర్న్ సైట్లు వీక్షించమని మీకు వచ్చే సందేశాలను నమ్మవద్దు- మీ స్నేహితులు బంధువులు లేదా పై అధికారుల యొక్క వాట్సాప్ డీపీ లతో డబ్బును అడిగినట్లయితే నమ్మకండి - నమ్మదగని మూలం నుండి వచ్చిన మెయిల్స్ లేదా అటాచ్మెంట్ ఓపెన్ చేయవద్దు - మీ కంప్యూటర్లు/ మొబైల్ లలో అసురక్షిత /అన్ వెరిఫైడ్ ప్రోగ్రామ్ లను ఇన్స్టాల్ చేయవద్దు- ఎనీ డెస్క్



లేదా టీం వ్యూయర్ వంటి రిమోట్ అప్లికేషన్లను డౌన్లోడ్ చేయకండి- ఓపెన్/పబ్లిక్ వైఫై నెట్వర్క్ లను ఉపయోగించవద్దు - పబ్లిక్ ప్రదేశాలలో యుఎస్బి పోర్టులతో చార్జింగ్ పెట్టకండి- పార్ట్ టైం జాబులు లేదా వర్క్ ఫ్రం హోం అని వచ్చే కాల్స్ లేదా సందేశాలను నమ్మకండి మరియు రెస్పాండ్ అవ్వకండి- స్టాక్స్ లో/ ఐపీఓస్ లో పెట్టుబడి పెట్టే ముందు నకిలీ ట్రేడింగ్ ప్లాట్ఫారం పట్ల జాగ్రత్త వహించాలి.

ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎవరు కూడా సైబర్ నేరాల బారిన పడవద్దని ఫోన్ కు వచ్చే ఎటువంటి అసంబంధిత లింక్ ను ఓపెన్ చేయవద్దని బ్యాంకు వివరాలు ఓటీపి పాస్వర్డ్స్ ఎవరికి తెలియచేయవద్దని అనుకోని విధంగా మోసపోతే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి డయల్ చేయండి లేదా రీరీరీ.ఛిఝఛటఛిటజీర్ఝు.జౌ౪.జీ కు లాగిన్ చేసి కంప్లైంట్ నమోదు చేయవలసిందిగా ఎస్పీ కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య,మహబూబాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ శ్రీనివాసరావు , డీఎస్పీ మహబూబాబాద్ తిరుపతి రావు,ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ శరవయ్య, కురవి ఎస్.ఐ గోపి, రూరల్ ఎస్.ఐ దీపిక, గన్ మెన్ శ్రీధర్ పాల్గొన్నారు.

## నిషేధిత మత్తు పదార్థాలు అమ్మినట్లయితే

# కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ



వాజేడు జూలై 6 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని చెరుకూరు గ్రామంలో వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ ఆధ్వర్యంలో ప్రతి షాపును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మండలంలో మత్తు పదార్థాలకు పల్లెటూరులోని యువకులు బానిస అవుతున్నారన విషయం తెలుసుకున్న ఎస్సై దిద్దుబాటు చర్యగా ముందస్తు జాగ్రత్తగా చెరుకూరులోని ప్రతి షాపును పరిశీలించి ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన అటువంటి దృష్టశక్తులకు సహాయ సహకారాలు అందించిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు చోటు కల్పించినట్లు తమ దృష్టికి వస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు.

# విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి



మరిపెడ,జూలై 06,మేజర్ న్యూస్(సూర్య): విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన మరిపెడ మండలం లోని బాల్ని ధర్మారం గ్రామ శివారులోని శనివారం చోటుచేసుకుంది.గ్రామంలోని గౌని శిరీష కు చెందిన పాడి గేదె మేత మేసుకుంటు ట్రాన్స్ఫార్మర్ వద్ద ఉన్న ఎర్త్ వైర్లకు తగిలి విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు గౌని శిరీష తెలిపారు.సుమారు ఎద్దు విలువ రూ.50 వేలకు పైనే ఉంటుందని,ప్రభుత్వమే తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# ధరణి పేరుతో దోచుకున్నారు

### రేవంత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని త్వరలో 'సీఎం' సినిమా తీస్తా

### రచయిత నిర్మాత డైరెక్టర్ జాతీయ బిసి చైతన్య సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భయ్యా వెంకట నరసింహారాజ్



కురవి,జులై,06, మేజర్ న్యూస్ (సూర్య):పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల పాలించిన కేసీఆర్ ధరణి పేరుతో బిఆరెస్ నాయకులు సహజ సంపదను దోచుకున్నారని,రేవంత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని త్వరలో 'సీఎం' సినిమా తీస్తానని రచయిత, నిర్మాత, డైరెక్టర్ జాతీయ బిసి చైతన్య.సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భయ్యా వెంకటనరసింహరాజ్ అన్నారు.శనివారం కురవి మండల కేంద్రములోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి వారి సన్నిధిలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నరసింహ రాజ్ మాట్లాడుతూ మరిపెడ రైతు కుటుంబంలో జన్మించిన తను,ఎన్నో కష్టాలు ఎదుర్కొని సీనిమా రంగంలోకి ప్రవేశించానని ఆయన అన్నారు.ఆర్ నారాయణ మూర్తి శిష్యునిగా సినిమా రంగంలో చేరి సొంత బ్యానర్ శ్రీ వెంకట లక్ష్మీనరసింహ ప్రొడక్షన్స్ ఏర్పాటు చేసుకొని తన బ్యానర్ లో అల్లుడు బంగారం, అంతేనా ఇంకేం కావాలి, మహారాజు తదితర సినిమాలు షూటింగ్ జరుగుతున్నాయని ఆయన అన్నారు..ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి త్వరలో ధరణి పోర్టల్ ను రద్దుచేసి రైతుల సమస్యలు పరిష్కరిస్తారని,రైతులు అధైర్య పడి ఆత్మహత్యలు చేసుకోవద్దని ఆయన సూచించారు. సమావేశంలో పేరాల ఉపేందర్,గండమాల రోషయ్య తదితరులు పాల్గొన్నారు .

# నూతన సిఐని కలిసి శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు

పరకాల, జులై 06, మేజర్ న్యూస్: పరకాల నూతన సీఐ గా పదవిభాద్యతలు స్వీకరించిన వడ్లూరి క్రాంతికుమార్ ను శనివారం పరకాల పట్టణ యూత్ అధ్యక్షులు మచ్చ సుమన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పరకాల పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కాంగ్రెస్ కార్యదర్శి బాసాని సుమన్ , యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ , యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్కొన్నారు




# పూర్తిస్థాయిలో నిధులు రాక పాఠశాల అభివృద్ధిలో ఆటంకాలు

### మాజీ ఎస్ఎంసి చైర్మన్ కోటగిరికిరణ్

### వెంటనేపూర్తిగా విడుదలచేయాలి

నెల్లికుదురుజులై 6మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్ర ప్రభుత్వంప్రవేశపెట్టినమన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగాఅభివృద్ధి పనులకు అవసరమయ్యే నిధులుపూర్తిస్తాయిలో రాక పాఠశాల అభివృద్ధి పనులలో ఆటంకాలు ఏర్పడ్డాయనిమాజీ ఎస్ఎంసి చైర్మన్ కోటగిరి కిరణ్ తెలిపారు. శనివారం మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలోనిఎంపీపీ ఎస్ పాఠశాలలో మాజీ ఎస్ఎంసి చైర్మన్ కిరణ్ అభివృద్ధిపనులు చేయడానికి అవసరమైన పూర్తిస్థాయి నిధులనువెంటనే విడుదల చేయాలనిప్రభుత్వాన్ని కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ2022 23 సంవత్సరంలోమన ఊరు మనబడికార్యక్రమ అభివృద్ధి పనులకుసుమారు 6లక్షల50 వేల ఖర్చుతోచేపట్టడం జరిగిందని,





అందులో రెండు లక్షల 31వేల732 రూపాయల నిధులనువిడుదల చేశారని, మిగిలిననిధులువచ్చేలా అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు.కరణ కాలం కంటే ముందుగాఎస్టిమేషన్ వేయడం వల్లకరోనా తర్వాత అన్నిటికి రేట్లు పెరిగినష్టం వాటిలో కింద అని తెలిసి కూడా మన ఊరు మనబడి మన పిల్లలు అనే ఉద్దేశంతోనాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి చేసామని అన్నారు. నిధులు రాక బయట అప్పుఇచ్చినవారుఇబ్బంది పెడుతున్నారని,అప్పు తెచ్చి తీసుకున్న మెటీరియల్ ఇసుక,కంకర,ఐరన్ వంటివి పనుల కోసం గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్తున్నారనిఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు ప్రజా ప్రతినిధులుస్పందించిపెండింగ్ పిల్లలు వెంటనే విడుదల చేసేలాచొరవ చూపాలని అన్నారు.

# డెంగ్యూ, మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

### సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

### పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి




ములుగు, సూర్యప్రతినిధి జులై 6 (మేజర్ న్యూస్); డెంగ్యూ, మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై జిల్లా స్థాయి కో ఆర్డినేషన్ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లాలో చాలా మంది చెరువులు వాగులు చలిమల ద్వారా వచ్చే సహజసిద్ధమైన త్రాగు నీటిని ఉపయోగిస్తున్నారని కానీ అలా చేయడం సురక్షితం కాదని ఈ నేపథ్యంలోనే స్థానికంగా ఉండే ఆశ కార్యకర్తలకు, అంగన్వాడీ టీచర్ లకు, మహిళ సంఘాల సభ్యులు లకు సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని దీని ద్వారా స్థానికంగా గ్రామ ప్రజలకు వారు అవగాహన కల్పిస్తారని కలుషిత నీరు త్రాగడం వల్ల అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని, ఎక్కడపడితే అక్కడ నీటిని త్రాగవద్దని సూచించారు. పాఠశాలల్లో బ్లీచింగ్ పౌడర్ ను అందుబాటులో ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. డెంగీ, మలేరియా, విష జ్వరాలు ప్రబలకుండా పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. అటవీ ప్రాంతంలో ఉండే గుత్తి కోయ గ్రామాలలో మలేరియా డెంగ్యూ వ్యాధులను నియంత్రించడానికి ప్రత్యేక అధికారులు స్థానిక అధికారులు నిరంతరం గ్రామాలను పర్యవేక్షిస్తూ పరిశీలిస్తూ అప్రమత్తం చేయాలని సూచించారు. గ్రామాల్లో శానిటేషన్ ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, తాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. దోమల వ్యాప్తిని



నివారించాలని, మురికిగుంటల్లో ఆయిల్స్ బాల్స్ వేయాలని సూచించారు. ప్రజలు ఇండ్ల వద్ద పరిశుభ్రత పాటించాలని, బయట ఆహారం తీసుకోవద్దని తెలిపారు. వర్షాకాలంలో తాజా కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం గ్రామాల్లో డ్రై డే నిర్వహించాలన్నారు. గ్రామాల్లో మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ప్రత్యేకంగా గుత్తి కోయ ప్రాంతంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం కోసం స్థానిక ప్రజలను అప్రమత్తం చేయడం కోసం హెల్త్ వాలంటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా సురక్షితమైన మంచి నీటిని అందించడం జరుగుతుందని, మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను నిరంతరం శుభ్రం చేయాలని సూచించారు.గ్రామాలలో 10 సంవత్సరాలకు ఆరోగ్య స్థితిగతులు ఇప్పటి స్థితిగతులు చాలా మార్పు వచ్చిందని, జబ్బు బారిన పడేవారి సంఖ్య చాలా తగ్గిందని తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అజయ్ కుమార్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైంది. కనుక ఆరోగ్య మంత్రి ఆదేశం మేరకు జిల్లాల్లో పర్యవేక్షణలో భాగంగా

ఈ కార్యక్రమానికి విచ్చేసిన అనని తెలుపుతూ అన్ని రకాల పరీక్షలు మరియు మందులు ఆశా స్థాయి నుండి జిల్లా ఆసుపత్రి స్థాయి వరకు అంతట మూడు నెలలకు సరిపడ అందుబాటులో ఉండాలని, సస్పెక్టెడ్ డెంగ్యూ, మలేరియా కేసులను తగిన చికిత్సను అందించి పరిస్థితిని బట్టి పై ఆసుపత్రికి రిఫర్ చేయాలని ముఖ్యంగా జిల్లా ఆస్పత్రిలో కలుషిత నీటి ద్వారా వచ్చే వ్యాధులకు మరియు కీటక జనతా వ్యాధులకు సంబంధించి వేరువేరు వార్డులను నిర్వహించాలని, ప్రతి రిఫరల్ కేసు యొక్క ట్రాకింగ్ ఉండాలని తెలియజేశారు, ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ క్యూర్అనే నినాదంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జిల్లాలో ఆరోగ్యశాఖ, ఉమెన్ హెల్త్ అండ్ చైల్ మరియు పంచాయతీరాజ్ తదితర శాఖలందరూ సిబ్బంది కింది స్థాయి నుండి పై స్థాయి వరకు సమన్వయంతో పని చేస్తూ రాబోయే రోజుల కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని తెలియజేశారు, ఆస్పత్రిలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ విద్యుత్ సరఫరా అంతరాయాలను బ్లడ్ బ్యాంకుల్లో థియేటర్లో డెలివరీ రూమ్స్ లో వార్డులలో ఉండకూడదని తెలియజేశారు. ఈ కోఆర్డినేషన్ మీటింగ్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లెం అప్పయ్య మాట్లాడుతూ ములుగు జిల్లా గత సంవత్సరం స్థితిగతులను, సమస్య ఆత్మక ప్రాంతాలను, వాటిని ఎదుర్కొన్న తీరును వివరించారు. ఈ సంవత్సరంలో జిల్లాలో మే1 నుండి అసింమాటిక్ సర్వేలో 117 సమస్య ఆత్మక హేబిటేషన్లో నిర్వహించడం జరిగిందని, 11 మలేరియా పాజిటివ్ పిఎఫ్ కేసులు నిర్ధారించబడ్డాయని, తగిన చికిత్స అందించామని, వారందరూ గుత్తి కోయ హబిటేషన్స్ మైగ్రేటెడ్ ప్రజలుగా గుర్తించి ఆ గ్రామాలలో మలేరియాపై అవగాహన కల్పించామని వివరించారు. జూన్ మాసంలో 13వ తేదిన జిల్లా మంత్రి సమక్షంలో జరిగిన కోఆర్డినేషన్ సమావేశాన్ని అనుసరించి అడిషనల్ కలెక్టర్ సూచన మేరకు జిల్లాలో మాస్ మలేరియా టెస్టింగ్ నిర్వహించడం జరిగిందని, 34వేల 146 మందిని స్క్రీన్ చేయడం జరిగిందని దాన్లో మలేరియా కోసం గాను 22వేల 587 ఆర్డిటి కిట్లను వినియోగించడం జరిగిందని దాని ఫలితంగా 9 మలేరియా పిఎఫ్ పాజిటివ్ లు నిర్ధారించామని, ఆ మలేరియా కేసులకు సరైన చికిత్సను అందించి, అన్ని హ్యాబిటేషన్లకు మలేరియా డెంగ్యూ వంటి కీతకజనిత వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగిందని వివరించారు. ఈ సంవత్సరంలో 117 మెడికల్ క్యాంపులు నిర్వహించారని దానిలో 20వేల 119 మంది రోగులకు చికిత్స అందించారని, ఇంటింటి సర్వే ప్రారంభమైందని తెలియజేశారు. ఈ సమన్వయ సమావేశానికి జిల్లాలోని జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ జగదీశ్వర్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ మోహన్లాల్, గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచుకోవాలని, ముఖ్యంగా వరద నీరు ప్రవహించే ఐదు మండలాలలో సీజనల్ వ్యాధులు అవకాశం ఉంటుందని, మంచి నీటిని కాచి చల్లార్చి తాగాలి, వేడి ఆహారం భుజించాలి, పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి గుంటలలో నీరు నిల్వకుండా చూసుకోవాలని మురుగు నీటిలో లార్వా పెరగకుండా అవసరమైతే ఆయిల్ బాల్స్ సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా ఆసుపత్రి సూరింటెండెంట్ జగదీశ్వర్, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ లాల్, ప్రోగ్రాం అధికారి రవీందర్, ఏటూర్ నాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ సురేష్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ జినకల దుర్గారావు, ఎంపీడీవోలు, హెచ్ ఇ భాస్కర్, ఏపీవో లు, పంచాయితీ సెక్రటరీ లు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి సేవించి జీవితాలు నాశనం చేసుకోవద్దు: జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

కాటారం, జులై 06, మేజర్ సూర్య న్యూస్: గంజాయి సేవించి జీవితాలను నాశనం చేసుకోవద్దని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరో అన్నారు. శనివారం కాటారం పోలీస్ స్టేషన్ ఆవరణలో కాటారం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు నియంత్రణపై అవగాహన సమావేశం నిర్వహించారు. గంజాయి తాగుతూ పట్టుబడిన యువకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దనె ఉద్దేశంతో ఈ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై ఆరోగ్య సమస్యలు తలెత్తరమే కాకుండా నేరాలు చేసే అవకాశం ఉందన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడి ఏదైనా నేరం చేసినట్లయితే ఇలాంటి ఉద్యోగం రాదన్నారు. గంజాయి, ఇతర మత్తు





పదార్థాల బారిన పడిన యువకులకు మంచి మార్గంలో నడుచుకోవడానికి కౌన్సిలింగ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చెడు వ్యసనాలకు దూరం చేసుకుని మంచి ప్రవర్తనత మెలగాలని, లేనిపక్షంలో కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికను, అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, యువత ఎక్కువగా మత్తుకు బానిస అవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించి సమాచారం తెలిస్తే ప్రజలు స్థానిక పోలీసులకు గాని, డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడడం, మత్తు పదార్థాల వినిగించే వారిని ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ పి హెచ్చరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి వినియోగదారులు, రవాణా దారులపై నిగా పెట్టామని అన్నారు. కాటారం సబ్ డివిజన్ సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, చతిస్గడ్ లోని గడ్చిరోలి, చంద్రపూర్, బీజాపూర్ నుంచి గంజాయి రవాణా అయ్యే అవకాశం ఉందని గంజాయి రవాణా దారులకు చెక్ పెడుతున్నామని అన్నారు. పదేపదే నేరాలకు పాల్పడుతూ గంజాయి రవాణా చేస్తూ పట్టుబడితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం అనంతరం నూతన సాంకేతిక పరిజ్ఞానం (సి ఈ ఐ ఆర్) తో కాటారం సబ్ డివిజన్ పరిధిలో పోగొట్టుకున్న 11 చరవాణి లను జిల్లా ఎస్పీ బాధితులకు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ జి రామ్మోహన్ రెడ్డి, సీఐ నాగార్జున రావు, ఎస్సైలు అభినవ్, నరేష్, మహేందర్ కుమార్ యాదవ్, హరి శంకర్, చక్రపాణి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**మరమత్తు పనులు పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి రూరల్ (పలిమెల) జులై 06 మేజర్ న్యూస్ సూర్య; విద్యార్థులు వ్యాధుల బారినపడకుండా వ్యక్తి గత పరిశుభ్రత పాటించే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ పలిమెలలోని కేజీబీవీ పాఠశాలను అకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణను పరిశీలించారు. పాఠశాలలో పెండింగ్ ఉన్న మరమత్తు పనులను పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు తరచూ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కళాశాల ఆవరణలోని ఖాళీ ప్రాంతంలో మునగ, కరివేపాకు, చింత తదితర మొక్కలు నాటాలని సూచించారు. విద్యార్థులు 220 మంది వరకు ఉన్నారని అదనపు మరుగుదొడ్లు మంజూరు చేయాలని ఎస్ సో విజ్ఞప్తి చేయగా మంజూరు చేస్తామని తెలిపారు. పాఠశాలలో హై మాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. దోమలు వ్యాప్తి జరుగకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పీఆర్ ఈ ఈ దిలీప్, తహసిల్దార్ హేమ, ఎంపీడీవో శ్రీనివాసరావు, కెజిబివి ఎస్ ఓ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కను నాటి పెంచే బాధ్యత తీసుకోవాలి

**పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల**

**ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సంతోష్ కుమార్**



పరకాల, జూలై 06, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కను నాటి పెంచే బాధ్యత తీసుకోవాలని పరకాల ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సంతోష్ కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం పరకాల ప్రభుత్వ డిగ్రి కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి. ఓదెలు ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సంతోష్ కుమార్ ప్రారంభించి మొక్క ను నాటారు. ఈ సంద ర్భంగా డాక్టర్ బి. సంతోష్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాప కులు, అధ్యాపకేతులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు సకాలంలో అందుబాటులో ఉండాలి



జనగామ, జూలై 06, మేజర్ న్యూస్: నిరుపేదలకు సకాలంలో వైద్యం అందే విధంగా డాక్టర్లు అందుబాటులో ఉండాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఆదేశించారు.శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య శాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి వైద్యుల పని తీరును పర్యవే క్షించారు.హాజర్ రిజిస్టర్ను పరిశీలిస్తూ సిబ్బంది హాజరు తక్కువగా ఉండటం పై కారణాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు తప్పక అందుబాటులో ఉండాలని, నాణ్యమైన వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్లోని దోబి, కిచెన్ రూములను సందర్శించి డ్రైనేజీ పరిశీలించారు. అనంతరం ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. రోగు లు కూర్చునేందుకు మరిన్ని కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు.ఆక్సిజన్ ప్లాంట్ ను సందర్శించి నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు. సిటీ స్కాన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. డయాలసిస్ సేవలపై అడిగి తెలుసు కున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు . ప్రస్తుతం ఉన్న 50 కె.వి సామర్థ్యం ఉన్న జనరేటర్ స్థానంలో మెరుగైన విద్యుత్ సరఫరాకు 120 కెవి సామర్థ్యం గల జనరేటర్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్.ఈ. కి సూచించారు.వాటర్ ప్లాంట్ ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పార్కింగ్ గురించి



మాట్లాడుతూ ఎవ్వరికీ ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ ను ఏర్పాటు చేయాలన్నారు.సీసీ కెమెరాల పర్యవేక్షణ అత్యంత అవసరమని, భద్రత మరింత పెంచాలన్నారు. కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ రావు, ఇన్చార్జి పర్యవేక్షకులు కేశవ నాథ్, ఎమర్జెన్సీ నిర్వాహకులు బిక్షపతి, డాక్టర్లు వినయ్ నర్సింగ్ కళాశాల పర్యవేక్షకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి దేవాలయంలో వైభవంగా ప్రారంభమైన శాకాంబరి ఉత్సవాలు

**అమ్మవారికి సహస్ర కళాశాభిషేకంతో శాఖంబరి మహోత్సవాలు ప్రారంభం**

**ఉదయం కాళీ క్రమంలో సాయంత్రం కామేశ్వరి క్రమంలో భక్తులకు దర్శనం**

**శాకాంబరి ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే**

**నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు**

హనుమకొండ, జూలై 06, మేజర్ న్యూస్: వరంగల్ మహా నగరంలోని చరిత్ర ప్రసి ద్ధిగాంచిన శ్రీ భద్రకాళ దేవస్థానంలో శాకంబరీ నవరాత్ర మహోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 4.30 గంట లకు నిత్యాహ్నికం పూరైన పిమ్మట అమ్మ వారికి ఉత్సవానుజ్ఞ ప్రార్థన జరిపి అమ్మ వారి నుండి అనుమతి వచ్చిన మేరకు ఉత్సవ కార్యక్రమాలను ప్రా రంభించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, ఉత్సవ పూర్వాంగ విధి అర్చకులు నిర్వహించారు.ఉదయం 9 గంటలకు వరంగల్ పశ్చిమ నియో



జకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నీలిమ దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు.





# ఐటిఐ కాలేజ్ భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి: కలెక్టర్ రాహుల్ శర్మ



## బాధితులకు అండగా సీఎం సహాయ నిధి

### అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలికి సీఎం సహాయ నిధి నుండి రూ.2.30లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వేలేరు జూలై 06సూర్య న్యూస్ : ఆనారోగ్యంతో బాధపడుతున్న భాదితులకు సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. వేలేరు మండల కేంద్రానికి చెందిన బిల్లా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే కడియం దృషికి రావడంతో వారికీ ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2లక్ష 30వేల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించారు. శనివారం ఎల్ఓసిని వారి కుటుంబ సభ్యులకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వేలేరు మాజీ సర్పంచ్ మల్లికార్జున్, మల్లికుదుర్ల మాజీ సర్పంచ్ గోదల రాజీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క పై ఆరోపణలు చేస్తే సహించం

### సీతక్కపై కాదు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ సల్మాన్ పాషా



కొత్తగూడ జులై,06,(మేజర్ న్యూస్ ( సూర్య): ప్రజా నాయకురాలు, నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజల సమ స్యలపై పోరాడే ప్రజా నాయ కురాలు మంత్రి సీతక్క పై బిఆర్ఎస్ పార్టీకి సంబంధిం చిన సోషల్ మీడియా చేస్తున్న టువంటి దుష్ప్రచారాన్ని మరి యు సీతక్క పై చేస్తున్న ఆరో పణలపై చూస్తూ ఊరుకో బోమని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ సల్మాన్ పాషా హెచ్చరించారు. సోషల్ మీడియాలో సీతక్క పై జరుగుతున్న అసత్య ప్రచారం పై సల్మాన్ పాషా ఒక ప్రకటనను విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం... ఇసుకరాళ్ల రాజ్యం పేరుతో సోషల్ మీడియాలో పోస్టు పెట్టారని పేర్కొన్నారు. జూన్ 24వ తేదీన బీఆర్ఎస్ అధికారిక సోషల్ మీడియా పేజీలో ఈ పోస్టులు పెట్టారానీ, నిరాధార ఆరోపణలు చేశారని, ఇది సరికాదని అయన పేర్కొన్నారు..కరోనాకాలంలో ఎవరికివారు అన్నట్టుగా ఉంటే సీతక్క మాత్రం మారుమూల పల్లెలకు సైతం వెళ్ళి ఆహారపదార్థాలు అందచేసిన మహా నాయకురాలు అనీ,సీతక్క నిరాండబరత, సామాన్యుల్లో సామాన్యురాలిగా కలిసిపోయే స్వభావమే ఆమెకు ప్రత్యేకతను తీసుకువచ్చింద అని తెలిపారు.నిత్యం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే నాయకురాలిపై ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసే టిఆర్ఎస్ సోషల్ మీడియా మీద సైబర్ క్రైమ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా , ప్రజా పాలనలో ప్రజల కొరకు పనిచేసే ప్రజా నాయకుల మీద కాదు ప్రజా సమస్యల మీద ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు దృష్టి పెట్టాలని ఆయన పేర్కొన్నారు.

కాటారం, జూలై 06, మేజర్ సూర్య న్యూస్: ఐటిఐ కాలేజ్ భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం కాటారం మండలం గంగారం గ్రామంలో ఐటిఐ కాలేజ్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంగారం గ్రామంలోని కేజీబీవీ పాఠశాలకు పక్కనే ఉన్న ఏడెకరాల స్థలాన్ని ఐటిఐ కాలేజ్ నిర్మాణానికి కేటాయించినట్లు తెలిపారు. గతంలో టెండర్లు పిలవగా ఒక గుత్తదారు నిర్మాణ పనులు దక్కించుకున్నట్లు తెలిపారు. పనులు దక్కించుకున్న గుత్తేదారులు పనులు మొదలు పెట్టలేదని అధికారులు జిల్లా కలెక్టర్ తెలుపగా నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని లేదంటే గుత్తి దారు కాంట్రాక్టు రద్దుచేసి మరొకరికి కేటాయిస్తామని తెలిపారు. స్థలం అన్యక్రాంతం కాకుండా స్థలం చుట్టూ కంచవేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట తాసిల్దార్ నాగరాజు, ఆర్ఐ వెంకన్న, ఐటిఐ కాలేజీలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కందుకూరి రాజు కుటుంబాన్ని పరమర్శించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్

నర్సింహులపేట జూలై 6 సూర్యా మేజర్ న్యూస్. కందుకూరి రాజు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్. జూన్ 4వ తారీఖున సాయంత్రం 6 గంటల సమయంలో కిరాణం షాపులో పెట్రోల్ బాటిల్ చేతి నుండి జారిపడి పెట్రోల్ చుక్కలు ఎలక్ట్రిక్ స్విచ్ బోర్డు పై పడి కిరాణం షాపులో పెట్రోల్ డీజిల్ ఉండడం వలన మంటలు అధికమై స్రవంతికి మంటలు అంటుకొని తీవ్ర గాయాలు కాగా మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి ఖమ్మం అక్కడి నుండి హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రి కి తరలించగా 30 రోజుల తర్వాత హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం 10 గంటలకు మరణించింది. మృతురాలికి భర్త రాజు,నాలుగు సంవత్సరాల పాప,ఎనిమిది నెలల బాబు ఉన్నారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు స్రవంతి స్వగ్రామమైన బొజ్జన్నపేట లో ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దశ్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ సినియర్ నాయకులు పల్లెల శ్రీనివాస్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు గాడిపెల్లి శ్రీను, ముఖేష్ బేతమల్ల శ్రీనివాస్, బేతమల్ల ఉప్పలయ్య,మహేష్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాలుగోన్నారు.

## ఏఈఓ గా పనిచేస్తూనే ఏవో పోస్ట్ కొట్టిన మహమ్మద్ జావేద్ ఖాన్




మరిపెడ, జూలై 06,మేజర్ న్యూస్ (సూర్య): కృషి,పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అని నిరూపించాడు ఓ యువకుడు.గత సంవత్సరం మే26 న టిఎస్పిఎస్సి నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి డైరెక్ట్ రిక్రూట్మెంట్ లో భాగంగా తాజాగా టీఎస్పీఎస్సీ విడుదల చేసిన ఫలితాలలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రానికి చెందిన మహ్మద్ జావీద్ ఖాన్ ఏవో గా సెలెక్ట్ అయ్యారు.ఈ సంద ర్భంగా జావిద్ ఖాన్ మాట్లాడుతూ,తాను స్థానిక శ్రీ రాఘవ విద్యానికేతన్ లో చదువుకున్నానని,పదవ తరగతిలో 540 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచానని,మెదక్ లోని బసంత్పూర్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీలో అగ్రికల్చర్ డిప్లమా 9.25 ఓజిపిఏ తో పూర్తి చేశానని,తరువాత అగ్రిసెట్ ఎగ్జామ్ రాసి రాష్ట్రస్థాయిలో ఆరవ ర్యాంక్ సాధించి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ యూనివర్సిటీ రాజేంద్ర నగర్ లో అగ్రికల్చర్ బీఎస్సీ లో సీటు సాధించి 8.6 ఓజిపిఏ తో డిస్టింక్షన్ తో ఉత్తీర్ణత సాధించాను అన్నారు.ఆ తరువాత 2016లో టీఎస్పీఎస్సీ కండక్ట్ చేసిన ఏఈఓ పరీక్షలో సెలెక్ట్ అయ్యి బురాన్ పురం ఏఈఓ గా నియమించడం జరిగిందని అన్నారు. విధులు నిర్వహిస్తూనే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యానని,పగలు ఉద్యోగం చేస్తూ రాతి చదువుకునేవాడినని,తన తండ్రి బషీద్ ఖాన్,తల్లి రెహనా బేగం లు ముందు నుండి ప్రోత్సహించేవారని ఇంటికి పెద్ద కొడుకు నైనా కూడా కుటుంబ బాధ్యతలు,సమస్యలు నా దాకా రాకుండా వాళ్లే చూసుకుంటూ నన్ను చదువుల్లో ప్రోత్సహించారని,జీవిత భాగస్వామి సహకారం మరువలేదని ఉదయం ఉద్యోగం చేస్తూ రాత్రులు చదువుకుంటూ ఉండడంతో ప్రోత్సహించేదని సపోర్టుగా ఉండేదని అన్నారు. టీఎస్పీఎస్సీ నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి పరీక్షలో 148 పోస్టులు ఉండగా రాష్ట్రవ్యాప్తంగా 8500 మంది పోటీపడ్డారని, జూన్ 26న విడుదల చేసిన ఫలితాలలో తాను సెలెక్ట్ కావడం ఆనందంగా ఉందని, రైతులకు వ్యవసాయానికి సేవ చేయడమే తన కర్తవ్యం అని అన్నారు.మండల కేంద్రానికి చెందిన జావేద్ ఖాన్ చిన్న వయసులోనే మండల స్థాయి లో ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో స్థానికులు జావేద్ ను అభినందించారు.

## బంజారాలు ఎంతో పవిత్రతతో జరుపుకునే మొదటి పండుగ సీత్లా పండుగ

### 9న సీత్లా భవాని పండుగను జరుపుకొని జాతి ఐక్యతను చాటుదాం బిఆర్ఎస్ మండల యువ నాయకులు బోడ మురళి నాయక్



చెన్నారావుపేట జూలై 6 (సూర్య మేజర్ న్యూస్): బంజారా గిరిజనులు ఎంతో పవిత్రంగా జరుపుకునే సీత్లా భవాని (దాటుడు) పండుగను వేరువేరు తేదీల్లో కాకుండా అందరం ఒకేసారి ఈ నెల 9 న మంగళవారం రోజున జరుపుకుని జాతి ఐక్యతను చాటుదామని బిఆర్ఎస్ మండల యువ నాయకులు బోడ మురళి నాయక్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడారు. ప్రకృతిని పూజించడం, ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకతని గిరిజనుల కట్టు బొట్టు, వేశధారణ ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు అతి పవిత్రమైనవని అన్నారు.అదేవిధంగా పండుగ సందర్భంగా పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తుందన్నారు. ఏడుగురు అమ్మవార్లు కాళీకమాత, తులజ భవాని, మేరమ్మ యాడి (జగదాంబమాత), సీతమ్మ మాత, మంత్రాల్ మాత, హింగ్లాజ్ మాత, ద్వాల్ అంగల్ యాడిలను కొలువు దీర్చే ప్రజలు, పంట పైర్లు, పశువు సంపద ఆరోగ్యంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆషాడమాసం శుక్లపక్షం మొదటి లేదా రెండవ మంగళవారం గిరిజన జాతి శోభ ఉట్టిపడేలా సీత్లా పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ మాసంలో వచ్చే నాలుగవ మంగళవారం వేరేవేరుగా దాటుడు పండుగ జరుపుకుంటున్నారన్నారు. అయితే అలాకాకుండా ఇక నుంచి బంజారా గిరిజనులాంతా శుక్లపక్షం చాందని రాత్ మొదటి మంగళవారం జరుపుకోవాలని కోరారు. లంబాడీల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికగా నిలిచే సీత్లా భవాని పండుగను 9 న మంగళవారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులంతా జరుపుకుని జాతి ఐక్యతను చాటాలని ఆయన కోరారు.

# సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## యాస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ (పలివెల) జూలై 06,మేజర్ న్యూస్ సూర్య : సంపూర్ణ అభియాన్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ,వెనుక బడిన ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా యాస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. పలిమెల మండల కేంద్రంలో సంపూర్ణత అభియాన్ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారి నుండి సంపూర్ణతా అభియాన్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అంగన్వాడి కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో గ్రామీణ అభివృద్ధి శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖలచే ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెనుక బడిన ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా నీతి ఆయోగ్ దేశవ్యాప్తంగా 500 బ్లాకులను ఎంపిక చేయగా అందులో మన జిల్లా నుండి మహాముత్తారం, పలిమెల మండలాలు ఎంపిక కాబడ్డాయని తెలిపారు.యాస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్ ప్రత్యేక నిధుల ద్వారా రానున్న మూడు నెలల నిర్దేశిత కాలంలో వైద్య, విద్యా, సంక్షేమ, వ్యవసాయ, ఉద్యాన, గ్రామీణాభివృద్ధి తదితర అన్ని శాఖల సమన్వయంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని తెలిపారు. జూలై 4 నుండి సెప్టెంబర్ 30, 2024 వరకు సంపూర్ణత అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన పారామీటర్ల ప్రకారం అన్ని శాఖలు పనిచేయాలని ఆదేశించారు. మండలం లోని ప్రతి గడపకు ఈ కార్యక్రమం చేరాలని నూటికి నూరు శాతం లక్ష్యం సాధించాలని కోరారు. గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన నవజాత శిశువులు జన్మిస్తారని, గర్భ నిర్ధారణ జరిగిన నాటి నుండి క్రమం తప్పక వైద్య సేవలు పొందే విధంగా వైద్య, మహిళా సంక్షేమ శాఖలు కృషి చేయాలని ఆదేశించారు. ఆశాలు, ఏఎన్ఎం లు వైద్య సేవలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి బిడ్డ ప్రాణాంతక మైన వ్యాధుల బారిన పడకుండా 11 రకాల వ్యాక్సిన్లు వేయించాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలని ఏదైనా తినే ముందు చేతులను సబ్బుతో పరిశుభ్రంగా కడుక్కోవాలని అపరిశుభ్రత వల్ల రోగాల వ్యాప్తి జరుగుతుందని అన్నారు.మహిళలు వేధింపులకు గురైతే 181, 0-19 వయసున్న పిల్లలు హింసకు గురైతే 1088 నంబర్ ద్వారా సహాయక కేంద్రాలకు సమాచారం ఇవ్వాలని అన్నారు. కాలానికి అనుగుణంగా గ్రామాలలో మార్పులు వస్తున్నాయని మరింత అభివృద్ధి సాధించాలని పిల్లల చదువు, ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల శ్రద్ధ వహించి సంపూర్ణత అభియాన్ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను జిల్లా పరిషత్ పాఠశాలగా మార్చాలని త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరగా పరిశీలిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ పోలీస్ స్టేషన్ దగ్గర ఎంపీడీవో, తహసిల్దార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. తక్షణమే నిర్మల్ చేపట్టి విధంగా చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, యాస్పిరేషనల్ ప్రొఫెషనల్ గాయత్రి, సి పి ఓ సామ్యూల్, డిఎం హెచ్ ఓ మధుసూదన్, డిపిఓ నారాయణరావు, డిఆర్డిఓ నరేష్ , ఉద్యాన శాఖ అధికారి సంజీవరావు, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, మహిళా సంక్షేమ అధికారి అవంతి, డీఈఓ రాజేందర్, పిఆర్ ఈ ఈ దిలీప్, తహసీల్దార్ హేమ, ఎంపిడిఓ శ్రీనివాస్, సీడీపీవో ఆర్ రాధిక తదితరులు పాల్గొన్నారు








# డా శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి

### బిజెపి మండలం అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్



ఖానాపురం జూన్ 06,మేజర్ సూర్య న్యూస్ : భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు '. దేశ సమైక్యత కోసం అహర్నిశలు శ్రమించిన కఠోర దేశభక్త శ్రామికుడు. ' పశ్చిమ బెంగాల్ రాష్ట్రం మన దేశంలోనే ఉండడం కోసం ఉద్యమం తో సాధించిన మహా దేశ భక్తుడు '. ' దేశ్ సమగ్రత కోసం మంత్రిపదవికి రాజీనామా చేసిన త్యాగధనులు తొలి ప్రతిపక్ష నాయకులు.జమ్మూ కశ్మీర్ విలీనం కోసం ప్రాణాలు అర్పించిన అపర దేశ భక్తుడు నేటి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు నాయకులకు మరియు ప్రజలందరికీ ఆదర్శప్రాయుడు .డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మండలం లోని అన్ని గ్రామాలలో మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి జల్లి మధు, ఖానాపురం మాజీ సర్పంచ్ వేజెల్ల ఉమా మహేశ్వర రావు, సీనియర్ నాయకులు లింగ బత్తుల యాక స్వామి, తౌటు రమేష్, సామ మల్లారెడ్డి, బూడిద ముఖేష్, బెల్లం రాజేందర్, ఎర్ర కళ్యాణి, ఈసం లక్ష్మీనారాయణ, ఆకుల హేమంత్, బొల్లు రంజిత్, తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో మొక్కలను విరివిగా నాటాలి



### చెన్నారావుపేట ఎంపీడీవో గడ్డం దయాకర్

చెన్నారావుపేట జూలై 6 (సూర్య మేజర్ న్యూస్): గ్రామాల్లో విరివిగా మొక్కలను నాటి సంరక్షించాలని చెన్నారావుపేట ఎంపీడీవో గడ్డం దయాకర్, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజులు అన్నారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి పథం కార్యాలయం ఆవరణలో ఆశాజ్యోతి మండల సమైక్య మహిళలతో కలిసి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే లింగగిరి గ్రామంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. అంతేకాక ఎల్లాయగూడెం గ్రామం నుండి జల్లి గ్రామం వరకు, తిమ్మరాయిని పహాడ్ గ్రామం నుండి జోజిపేట నారాయణ తండా గ్రామం వరకు రోడ్డుకు ఇరు వైపుల మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దయాకర్, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లోని ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మొక్కలను విరివిగా నాటి పర్యావరణ పరిరక్షణను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ముక్కెర ఈశ్వర్, ఉపాధి హామీ ఏపీఓ అరుణ, మండల ప్రజా పరిషత్ సీనియర్ అసిస్టెంట్ నరేందర్, టైపిస్టు రజిత, సీసీలు కట్టయ్య, మంజుల, పంచాయతీ కార్యదర్శులు గొడిశాల వికాస్ గౌడ్, శ్యామ్, అవినాష్, నిట్టు, మమత, ఫీల్ అసిస్టెంట్లు కవిత, కర్ణాకర్, శ్రీదేవి, జిపి సిబ్బంది కుసుమ సురేష్, యాకూబ్ పాషా, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

